

# Indian National Movement



భారత జాతీయోద్యమాన్ని 1857-1947 మధ్య కాలంలో అనేక దశలలో నిర్వహించటంజరిగింది.మహా విప్లవం(1857)తో ఆరంభమై వందేమాతరం, సహాయ నిరాకరణ ఉద్యమం,శాసనోలంఘున వంటి వివిధ ఘట్టాలతో కూడుకొని క్విట్ ఇండియా ఉద్యమాలతో పతాకస్థాయికి చేరుకొని దేశ స్వాతంత్ర్య సాధనతో ఈ ఉద్యమం పరిసమాప్తమయింది. భారతీయులు యొక్క మనోధైర్యసాహసాలు, అహింసయుత పద్ధతులు ప్రభావం వల్ల అనేక చారిత్రిక అంశాల నేపధ్యంలో బ్రిటిష్ ప్రభుత్వంభారతీయులకి స్వాతంత్ర్యాన్ని ప్రసాదించింది.

భారత జాతీయోద్యమం ప్రపంచ దేశాల స్వాతంత్ర్య ఉద్యమాలన్నింటి కంటే వినూత్నమైనదిగా చరిత్రకారులు వర్ణించారు.

“There was a greater truth — that of a glorious struggle, hard-fought and hard-won, in which many fell martyrs and countless others made sacrifices, dreaming of the day India would be free. That day had come. The people of India saw that too, and on 15 August — despite the sorrow in their hearts for the division of their land danced in the streets with abandon and joy.”

— **Bipan Chandra, India's Struggle for Independence**

# ఆవిర్భావ కారణాలు:

1. బ్రిటీష్ పరిపాలన:

2. దేశ ఆర్థిక, పాలనా ఏకీకరణ:

3. ఆంగ్లేయ విద్య :

4. వార్తా పత్రికలు:

5. పాలకుల - జాత్యంహాకారం:

6. బ్రిటీష్ అధికారుల కాఠిణ్యత చట్టాలు:

7. సాంఘిక మత ఉద్యమాలు:

8. మహావిప్లవం:

10. దుర్భర దారిద్ర్యం:

# భారత జాతీయోద్యమానికి గల కారణాలు

<u>ఆవిర్భావ కారణాలు:</u>

1. <u>బ్రిటీష్ పరిపాలన:</u>
2. <u>దేశ ఆర్థిక, పాలనా ఏకీకరణ:</u>
3. <u>ఆంగ్లేయ విద్య :</u>
4. <u>వార్తా పత్రికలు:</u>
5. <u>పాలకుల - జాత్యంహకారం:</u>
6. <u>బ్రిటీష్ అధికారుల కాఠిణ్యత చట్టాలు:</u>
7. <u>సాంఘిక మత ఉద్యమాలు:</u>
8. <u>మహావిప్లవం:</u>
9. <u>దుర్భర దారిద్ర్యం:</u>
10. <u>అంతర్జాతీయ ప్రభావం:</u>




భారత జాతీయోద్యమం ప్రపంచ దేశాల స్వాతంత్ర్య ఉద్యమాలన్నింటి కంటే వినూత్నమైనదిగా చరిత్రకారులు వర్ణించారు.

## 1. బ్రిటీష్ పరిపాలన:

బ్రిటీష్‌వారు తమ ప్రయోజనాల నిమిత్తం పాలించారు. భారత ప్రజల శ్రేయస్సుని బ్రిటీష్ ప్రయోజనాలకోసం బలిపెట్టారు. అయితే వీరు ప్రవేశ పెట్టిన తంతి, తపాల, వార్త, రహదారి, రైలు వంటి సౌకర్యాలను ఏర్పరిచారు. దేశమంతటా ఏకీకృతపాలనను అమలు చేశారు. అయితే బ్రిటీష్ పాలకులు కల్పించిన సౌకర్యాలను భారతీయ నాయకులు సద్వినియోగం చేసుకొని బ్రిటీష్ ప్రభుత్వ దమన పాలనను దోపిడిని ప్రజలకుతెలియజేశారు..

## RAILWAY, TELEGRAPH AND POSTA DEPARTMENTS

1. The first railway line connecting Bombay with Thane was laid down in 1853. It covered a distance of twenty-six miles.
2. In 1852 Dalhousie introduced the Electric Telegraph System in India. The first telegraph line from Calcutta to Agra was opened in 1854, covering a distance of 800 miles.
3. The credit of establishing Postal Department also goes to Lord Dalhousie. In 1854 a new Post Office Act was passed.







## 2. దేశ ఆర్థిక, పాలనా ఏకీకరణ:

1920 శతాబ్దాలలో భారతదేశ సమైక్యత ఒక జాతిగా రూపొందింది. కాబట్టి జాతీయ
భావం ప్రజల్లో సులువుగా అల్లుకుపోయింది. వీరు ప్రవేశపెట్టిన సంస్కరణల వలన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ విచ్ఛిన్నం అయి అఖిల భారత స్థాయిలో ఆధునిక వ్యాపార పరిశ్రమలు
ప్రారంభం కావడం వలన "భారత-ఆర్థిక జీవనం" ఏకరాశి అయింది. బొంబాయిలో తయారైన వస్తువులు ఎక్కడో దూరంగా ఉన్న పెషావర్, లాహోర్‌లలో అమ్ముడవుతున్నాయి. భరత-గ్రామ సీమల్లో జీవించే కోట్లాది రైతులు బతుకులు సన్నిహితంగా ముడిపడ్డాయి. వీటన్నింటికీ కారణమైన తమ ఉమ్మడి శత్రువైన బ్రిటీష్ వాళ్ళ చేతులలో బాధ పడుతున్నారని భావించారు.

## 3. ఆంగ్లేయ విద్య:

19వ శతాబ్దంలో ఆధునిక పాశ్చాత్యవిద్య ఆలోచన విధానం మార్పు ఫలితంగా ప్రజలలో ఒక నూతన హేతువాద, లౌకిక, ప్రజాస్వామిక జాతీయవాద రాజకీయ,దృక్పథాన్ని అలవర్చుకున్నారు. బ్రిటీష్ కాలంలో 'లార్డ్‌మెకాలే' సంఘం సిఫారసువలన భారతదేశంలో ఆంగ్లేయ విద్యను ప్రవేశ పెట్టారు.

జె.యస్. మిల్,హెర్బర్ట్-స్పెన్సర్, ఎడంబర్క్, ఆడమ్స్మిత్, హాబ్స్ లాక్, రూసార్రి వంటి ఆంగ్ల రచయితలు ప్రభోధించిన స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం, ప్రజాస్వామ్యం మొదలైన భావనలను వారు ఆకళింపు చేసుకున్నారు.

**Lord Macaulay**

1."A single shelf of a good European library was worth the whole native literature of India and Arabia," Macaulay wrote in the *Minute*.

2. He envisaged creating "a class of persons, Indian in blood and colour, but English in taste, in opinions, in morals, and in intellect".



## 4. వార్తా పత్రికలు:

జాతీయవాదులు దేశభక్తి సందేశాన్ని ప్రజలలో ప్రచారం చెయ్యటానికి ఆధునిక ఆర్థిక సామాజిక రాజకీయ భావాలను ప్రజల్లో వ్యాప్తి చెయ్యటానికి, అఖిలభారత జాతీయ చైతన్యాన్ని కలిగించటానికి పత్రికలు 'ప్రధాన సాధనంగా' ఉపయోగపడినాయి.

బెంగాల్‌లో హిందూ పేట్రియాట్, అమృతబజార్ పత్రిక, ఇండియన్ మిర్రర్, ది బెంగాలీ, సోంప్రకాశ్ సజీవని, బొంబాయిలో రాస్త్‌గోఫ్తర్, ది నేటివ్ ఒపీనియన్, ఇందు ప్రకాశ్, మరాఠి కేసరి, మద్రాసులో ది హిందూ స్వదేసి మిత్రన్, ఆంధ్ర ప్రకాశిక, కేరళ పత్రిక, యూపిలో అడ్వకేట్ హిందుస్థాని ఆజాద్, పంజాబ్‌లో ట్రిబ్యూన్ అక్బర్-ఇ-అమ్, కోహినూర్'లాంటి వార్త పత్రికలు.

జాతీయ సాహిత్యం నవల, వ్యాసం దేశభక్తి గేయాల రూపంలో ప్రజల్లో జాతీయాభిమానాన్ని చైతన్యాన్ని రేకెత్తించడంలో కీలకపాత్ర పోషించాయి. "బెంగాల్‌లో బంకింగ్‌చంద్ర చటర్జీ,
రవీంద్ర అస్సాంలో లక్ష్మీనాథ్, బెజ్‌బారువా, మహారాష్ట్రలో విష్ణుశాస్త్రి చిప్‌లంకర్, తమిళనాడులో సుబ్రమణ్యభారతి, ఉర్దూలో అల్తాఫ్ హుస్సేన్ అలి" ఆనాటి కవులు.

## 5. పాలకుల – జాత్యంహాకారం:

ఇంగ్లీషు వాళ్ళలో చాలామంది భారతీయులతో వ్యవహరించిన సందర్భలలో ప్రదర్శించిన జాతిపరమైన ఆధిక్యతాభావం భారత్‌లో జాతీయభిమానం ఎదుగుదలకి కాకపోయినా ప్రధాన కారణం అయింది. ఇంగ్లీషువాళ్ళు విద్యవంతులైన భారతీయుల్ని సైతం అవమానించారు.

ట్రివిలియన్ అనే ఇంగ్లీషు చరిత్రకారుడు 1864లో న్యాయమూర్తుల న్యాయ నిర్ణయాన్ని గురించి ఇలా వ్యాఖ్యానించాడు 'న్యాయస్థానంలో ఒక్క ఇంగ్లీషు వ్యక్తి సాక్ష్యానికి పెక్కుమంది హిందూవుల సాక్ష్యం కన్నా ఎక్కువ విలువ ఉంది. అలాగే రైళ్ళలో భారతీయుల్ని రానీంచేవారు కాదు. ఇంగ్లీషు వాళ్ళముందు భారతీయులు తామంతా ఒక్కటే అని భావించడానికి ఇది దారితీసింది.

## 6. బ్రిటీష్ అధికారుల కాఠిన్యత చట్టాలు:

1870 ప్రాతంతానకి భారత రాజకీయ రంగం
మీద ప్రధాన శక్తి అనిపించేంత బలాన్ని పడిన భారతీయుల జాతీయవాదు పుంజుకుంది.
దానికి స్పష్టమైన రూపం ఏర్పరచటానికి గాను లార్డ్-లిట్టన్ అభివృద్ధి నిరోధక ప్రభుత్వం
అవసరమైంది. వివాదాస్పదమైన ఇల్బర్ట్-బిల్లు ఆది - ఒక సంఘటిత రూపంలో
అవతరించటానికి అవకాశం కలిగింది.

1870-1880 సంవత్సరాల మధ్య లార్డ్-లిట్టన్ వైస్రాయి -
బ్రిటన్ నుండి
ఇండియాకు ఎగుమతయ్యే నూలు వస్త్రాల మీద దిగుమతి సుంకాలు రద్దయ్యాయి.
బ్రిటీష్‌పారిశ్రామికుల్ని సంతోష పెట్టటానికి తీసుకున్న నిర్ణయం భారతీయ బట్టల-పరిశ్రమలను
దెబ్బకొట్టడానికి కారణం అయ్యింది. 1878ఆయుధ చట్టం ప్రజల్ని నిరాయుధుల్ని చేసింది.
1883
భారతీయ జిల్లా మెజిస్ట్రేట్ స్పెషల్ జడ్జీలు, క్రిమినల్ కేసుల్లో - యూరోపియన్లు
విచారించాడనికి అధికారం తగ్గించారు. అలాగే
ఇల్బర్టు బిల్లు సైతం భారతీయులను ఒకే త్రాటిపైకి తెచ్చింది. ఈ కారణాల వలన
భారతీయుల్లో చైతన్యం ఏర్పడి జాతీయోద్యమానికి కారణం అయ్యింది.

# 7. సాంఘిక మత ఉద్యమాలు:

భారతదేశంలో నాడు సాంఘిక మత సంస్కరణ ఉద్యమాలువిస్తృత ప్రాచుర్యంలోకి వచ్చాయి. రాజారమ్మోహన్‌రాయ్ స్థాపించిన బ్రహ్మసమాజం,

1893 – రామక్రిష్ణమిషన్, స్వామి దయానంద సరస్వతి – ఆర్యసమాజం ద్వారా (1875) దివ్యజ్ఞాన సమాసం మేడం బ్లావట్స్కీ, కర్నల్–అల్కట్ వలన ఆకర్షణ గురైె అనిబీసెంట్–(ఐర్లాండ్ దేశస్థురాలు) భారతదేశంలో ప్రజలు జాతీయమత భావాలను పెంపొందించారు.

సయ్యద్ అహ్మద్ ఖాన్ – అలీఘడ్ ఉద్యమం ద్వారా శాస్త్రీయమైన ఆలోచనలను ప్రజలో రేకెత్తించారు. అలాగే మహమ్మద్ ఇక్బాల్ రచనలు.

## 8. మహావిప్లవం:

స్వదేశీ పాలకులు ప్రజల పట్ల బ్రిటీష్ పాలకులు అనుసరించిన అణిచివేత విధానాలు భారతీయుల్లో తీవ్ర అసంతృప్తి దారితీశాయి. ప్రధానంగా జనరల్ డాల్హౌసి ప్రవేశ పెట్టిన రాజ్యసంక్రమణ సిద్ధాంతం అలాగే భారతీయ సైనికులపట్ల వ్యవహరించే తీరు ఇవన్నీ కారణాలు అయ్యాయి. 1857లో బారక్‌పూర్‌లో మంగల్ పాండే సిపాయి బోగ్ అనే బ్రిటీష్ అధికారిని కాల్చి చంపాడు. ఝాన్సీలక్ష్మీబాయి, నానాసాహెబ్, తాంతియా తోపే, వంటి స్వదేశీపాలకుసలు బ్రిటీష్ విధానాలను ప్రజలకి తెలియజేసి వారిని జాతీయోద్యమంలో పాల్గొనే విధంగా చేశారు.


In 1857 revolt , thousnad of sepoys and
people were hanged and shoot the by
Britishers

## 9. కరువులు కాటకాలు:

మొదటి నుంచి బ్రిటీష్‌వారు కేవలం తమ ప్రయోజనిమిత్తం పాలించారు కానీ భారతదేశంలో రైతుల గురించి ఆలోచించలేదు, అలాగే వారిపై ఎక్కువ పన్నుల భారం వేయడం వలన రైతులు, ప్రజలు అప్పుల్లో మునిగారు. దీనికి తోడు కరువుకాటకాలు విపరీతంగా రావటం వలన ప్రజలు వేలాదిమంది మరణించారు. కరువు వలన ప్రజలు అన్ని సౌకర్యాలను కోల్పోయారని చరిత్రకారుల్లు విశ్లేషించారు. ఈ సమయంలోను బ్రిటీష్‌వారు ఎటువంటి సహాయ కార్య క్రమాలు చేపట్టకపోవడం వలన ప్రజల్లో పరాయి పాలన కంటే స్వాతంత్ర్యం సంపాదించి స్వదేశీయంగా స్వపరిపాలన ముఖ్యమని జాతీయవాదం వైపు మరలారు.

## 10. దుర్భర దారిద్ర్యం:

బ్రిటీష్ పాలకులు – భారతదేశంలో సామాన్య ప్రజల శ్రేయస్సుకు
సపాటు పడకుండా సంపన్న ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి
పాలన కొనసాగించారు. అయితే వారు ఎటువంటి ఉపాధి అవకాశాలు
లేక ఇబ్బందులు పడ్డారు. అసమానతలు ఆవిద్య అనర్థాల పాలయిన
సామాన్య భారతీయులు పేదరికి రేఖకు దిగువన నివసిస్తూ
దయనీయ జీవనం గడిపారు.

దీంతో బ్రిటీష్ పాలన పట్ల అసహనం ప్రదర్శించారు. పరాయి
పాలన కంటే ఆత్మగౌరవం స్వయం ఉపాధి కల్పించే స్వదేశీ పాలనయే
ఉత్తమమని గ్రహించి జాతీయోద్యమంలో పాల్గొన్నారు.
పూనుకున్నారు.





PATHATIC CONDITIONS UNDER COMPANY RULE

## 11. భారత జాతీయ కాంగ్రెస్ స్థాపన:

భారత జాతీయోద్యమంలో జాతీయ కాంగ్రెస్ స్థాపన ఒక మైలురాయిగా చెప్పవచ్చు. ఈ ఆలోచనకు పునాది వేసింది .హ్యూమ్ అనే ఇంగ్లీషు వ్యక్తికి దక్కింది. హ్యూమ్ ప్రముఖ భారతరాజకీయ నాయకులను కలిసి వారి సహాకారంతో 1885 డిసెంబర్ లో స్థాపించారు.

ప్రథమ జాతీయ కాంగ్రెస్‌ను సమావేశపరిచాడు. ఈ సమావేశానికి.బెనర్జీ అధ్యక్షతవహించాడు. వివిధ రాష్ట్రాలు నుంచి 72 మందసి ప్రతి నిధులు హాజరైనారు. వీరు దేశ వ్యాప్తంగా గల కార్యకర్తలలో పరస్పర పరిచయం, స్నేహసంబంధాల పెంపు, కుల మతాలనువిడనాడి ప్రజల అభిప్రాయాలను సంక్షిప్తం చేయడం,



The Indian National Congress conducted its first session in 1885 December 28-31

# 13. అంతర్జాతీయ ప్రభావం:

అదేకాలంలో ఇతర దేశాల్లో సంభవించినస సంఘటనలు
భారతదేశంలో సమరశీల భారత జాతీయోద్యమానికి దోహదం
చేశాయి. 1868 తర్వాత జపాన్ గొప్ప అభివృద్ధిన సాధించింది. జపాన్
రష్యా ఆధిపత్యం నుంచి బయటపడి త్వరితగావృద్ధి సాదించడం
భారతీయ మేధావులను ఆదర్శంగా నిలిచింది. లోక మాన్యతిలక్ -
1905లో జపాన్-రష్యాను ఓడి చింది.

తిలక్ సంపాదకత్వంతో వెలువడే కేసరి పత్రిక 1904 ప్రచురించి
బ్రిటీష్ వాళ్లని సముద్రంలోకి తోసేద్దాం ప్రపంచంలో అగ్ర-రాజ్యాల
మధ్య జపాన్-సరసన మనము మన స్థానాన్ని సాధించుకుందాం
అని చైతన్యం అయింది.

త్యాగా లకు సిద్ధపడి ప్రజలంతా ఒక్కటై రంగంలోకి
దూకితే నిరంకుశ ప్రభుత్వాలపైనా సవాలు
చేయ్యవచ్చుననే సత్యాన్ని ఐర్లాండ్, రష్యా, ఈజిప్టు,
టర్కీ, చైనాలలోని విప్లవోద్యమాలు,
దక్షిణాఫ్రికాలో బోయర్ యుద్ధం భారత ప్రజలకి
ఎక్కించారు. ఆత్మ బలిదానం అన్నింటి
కన్నా ముఖ్యంగా కావాలి.